తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
27 అక్టోబర్ 2025
Follow :

## భాధ్యతలు మరిచిన టౌన్ ప్లానింగ్ అధికారులు

### అనుమతుల జారీలో నిర్లక్ష్యం



- కమిషనర్ సీరియస్‌గా ఉన్న లెక్కలేదు.
- అక్రమ నిర్మాణల పై పట్టింపు లేదు.
- నోటీసులు జారీ చేసి వసూళ్లు.
- మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్‌కు మెమోల పరంపర!









మెయిన్‌లో..

**మల్కాజిగిరి, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో నివాస గృహాల అనుమతుల జారీలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా బిల్ డౌన్ అధికారిక వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి 21 రోజుల్లో అనుమతులు జారీ చేయాల్సి ఉండగా, టౌన్ ప్లానింగ్ విభాగం సెక్షన్ అధికారి సంగీత, డిప్యూటీ సిటీ ప్లానర్ బాల శ్రీనివాస్ దరఖాస్తు ఫైళ్లను కావాలనే తమ వద్దే ఉంచుకుని, గడువు ముగిసే చివరి రెండు రోజులలో డిప్యూటీ కమిషనర్ కు పంపుతున్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి, ఉన్నతాధికారులకు పంపడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఘోరంగా విఫలమయ్యారు.

## ప్రాణాలైనా ఇస్తాం.. భూములు ఇచ్చేది లేదు

### మొండిగౌరెల్లిలో రైతుల తీర్మానం



మెయిన్‌లో..

## యాదవుల ఐక్యతకు చిహ్నాం సదర్

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



మెయిన్‌లో..

### అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 237వ వారం

## నిత్య పూల మాల కార్యక్రమం



**ఘట్కేసర్, అక్టోబర్, 26 (జనం సాక్షి):** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 237వ వారం నిత్య పూల మాల కార్యక్రమం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఆదివారం అంబేద్కర్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా మచ్చ నరసింహ (ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు) విచ్చేసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మచ్చ నరసింహ గారు మాట్లాడుతూ.. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాల్లో చదివిన మేధావి, అంబేద్కర్ గారికి 18 డిగ్రీలు ఉన్నాయి, అంతటి మహోన్నతమైన వ్యక్తి మనకి దార్శనికుడిగా యువత ఎంచుకోవాలి, ఎంచుకొని ఆయన రచనలు చదివి జ్ఞానవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఆయన జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడిచి సామాజికంగా, ఆర్థికంగా మరియు రాజకీయంగా ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ గారు చెప్పిన విధంగా 'బోధించు, సమికరించు, పోరాడు.' అనే సూత్రం అధరంగా ఇకమత్యం తో ఉండి మన ఓటు మనకే వేసుకొని మన రాజ్యం ఏర్పర్చునే విధంగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో కె నర్సింగరావు (అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ), కె సత్యం, చల్లాపురం నారాయణ, ఇ వేణు గోపాల్, గంగారాం అంజయ్య, ఇ జగదీష్, బి గణేష్ గౌడ్, సి ఆనంద్, సి నిఖిల్, ఇ విష్ణు, జె అఖిల్, సి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ చైతన్య సీజ్ వెనుక

## జీహెచ్ఎంసీ కుట్రకోణం





మెయిన్‌లో..

- తల్లిదండ్రుల వాకబులో సంచలన వాస్తవాలు
- భవన యజమాని-అధికారుల మధ్య అక్రమ లావాదేవీలే కారణమా?
- సర్కిల్ ఉప కమిషనర్ బర్తరఫ్‌కు డిమాండ్
- విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన

శేరిలింగంపల్లి శ్రీచైతన్య పాఠశాల సీజ్ వెనుక జీహెచ్ఎంస్ కుట్రకోణం బయటపడింది. ఆదివారం వందలాది తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరి ప్రిన్సిపల్, ఏజీఎంతో వాకబు చేశారు. 2022 నుంచి నోటీసులు ఇచ్చామని అధికారులు చెబుతున్నా, యాజమాన్యానికి అక్టోబర్ 14న మాత్రమే మొదటి నోటీసు అందింది. నాలుగు రోజులోనే 18న హఠాతుగా సీజ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



**దోమ అక్టోబర్ 26 (జనంసాక్షి):** దోమ మండల పరిధిలో ని తిమ్మాయిపల్లి సాయిగణేష్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నాడు వర్త్య రుక్మి బాయ్, బాబు నాయక్ కూతురు రేష్మ వివాహ వేడుకల్లో రాకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చాపలవెంకటయ్య,చాపల లక్ష్మయ్య, మైలారం రాజునాయక్ , ఉప సర్పంచ్ కొత్త జంగయ్య, ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు మజ్జిగ వెంకటయ్య, వెంకట్ రామ్ రెడ్డి, కొత్త చంద్రయ్య,చాపల శ్రీనివాస్,నీరటి కిష్టయ్య, చాపల హనుమయ్య, కొత్త అంజిలయ్య, సుదర్శన్ రెడ్డి,బాబార్, మల్గస్ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

- హెచ్.పీ గ్యాస్ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి



**దోమ అక్టోబర్ 26 (జనంసాక్షి):** దోమ మండల పరిధిలోని అన్ని గ్రామా ల నుండి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో ఉచిత గ్యాస్ పొందుట గురించి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. కావున తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదవాళ్ళు ఈ పథకానికి డిజిటల్ రేషన్ కార్డు, రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరి ఆధార్ కార్డులు, ఇంటి ప్రధాన మహిళ బ్యాంకు పాస్ బుక్, మహిళకు సంబంధించిన రెండు ఫోటోలు జత చేసి దరఖాస్తు చేసుకో వాలని ఎలాంటి విచారణ లేకుండా తెల్ల రేషన్ కార్డు పొందిన చాలామంది ధనవంతులు దరఖాస్తు చేసుకోకుండా పేదవారికి అవకాశం ఇవ్వాలని దోమ హెచ్ పి గ్యాస్ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

## డివిజన్ అభివృద్ధే లక్ష్యం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, అక్టోబర్ 26 (జనంసాక్షి):** అల్వాల్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తూ మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ పలు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కౌకూరు ప్రియదర్శిని ఎంక్లేవ్, ప్రశాంత్ విహార్‌లలో రూ.81 లక్షల వ్యయంతో రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడం తమ ప్రధాన కర్తవ్యమని కార్పొరేటర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కె.నర్సింహారెడ్డి, జి.నర్సింహారెడ్డి, దేవేందర్‌రెడ్డి, గురునాధరావు, గోవిందరాజులు, చిరంజీవి, శ్రీనివాస్‌రెడ్డి, మంజూరెడ్డి, స్వాతి, లావణ్య పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికి ఆదర్శం

- బోడుప్పల్లో 349వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
- నేటి యువత అంబేద్కర్ స్ఫూర్తితో జ్ఞానాన్ని పొందాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య



**బోడుప్పల్ అక్టోబర్ 26 (జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 349వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ తన మేధస్సును, తన జీవితాన్ని భారతీయుల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దార పోసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి రౌండు టేబుల్ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత, పీడిత, బడుగు, బలహీన వర్గాల దుర్భర పరిస్థితిని, నాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వివరించి బ్రిటిష్ పత్రికలు సైతం అభినందించే విధంగా చేసిన మహోన్నత వ్యక్తి, అపర మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, బడుగు,బలహీన వర్గాల పట్ల యావత్ భారత జాతి పట్ల అత్యంత ముందుచూపుతో నిర్విరామంగా కృషి సల్పి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతీయుల పండించిన మహాత్ముడు అంబేద్కర్ అని, ప్రతి భారతీయుడు ప్రతిరోజు అంబేద్కర్ ను, స్మరించుకోవాలని, ప్రతి యువకుడు అంబేద్కర్ స్ఫూర్తితో అత్యున్నత విద్యలను అభ్యసించి విజ్ఞానాన్ని సంపొందించుకోవాలని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలుశ్రీరాములు, గరుగుల యాకయ్య, సగ్గు నరసింహ, వై శ్రీనివాస్, బండారి సాయి, ఏ రాజేష్, యేసు రాజు, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ పైప్ దెబ్బతిని భయాందోళన



**అల్వాల్, అక్టోబర్ 26 (జనంసాక్షి):** అల్వాల్ మెయిన్ రోడ్డులో డ్రైనేజీ పనుల సమయంలో గ్యాస్ పైప్‌లైన్ దెబ్బతిని స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. రాఘవేంద్ర హోటల్ వద్ద జిహెచ్ఎంసి అధికారులు జెసిబి సహాయంతో డ్రైనేజీ పనులు నిర్వహిస్తుండగా, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ సంస్థకు చెందిన పైప్ అనుకోకుండా దెబ్బతింది. దీంతో ఒక్కసారిగా గ్యాస్ లీక్ కావడంతో పరిసర ప్రాంతంలో గ్యాస్ వాసన వ్యాపించి ప్రజలు భయంతో ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అప్రమత్తంగా వ్యవహరించారు. గ్యాస్ సరఫరా సంస్థ హెల్ప్‌లైన్ కు కాల్ చేయడంతో అధికారులు స్పందించి సరఫరాను నిలిపి, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం మరమ్మతు పనులు చేపట్టింది. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది, జిహెచ్ఎంసి ఏఈ వరుణ్ దేవ్, జల మండలి అధికారి శేఖర్, ఇమ్రాన్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఛలో ఢిల్లీ

- మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం

**కాప్రా అక్టోబర్ 26 (జనంసాక్షి) :** రాజ్యాంగ హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరశురాం పేర్కొన్నారు.ఆదివారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేత చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుజ్జుక పరుశురాం, ఆంజనేయులు మాట్లాడుతూ నవంబర్ 26న జరిగే చలో ఢిల్లీ విజయవంతం చేయాలన్నారు. రాజ్యాంగ హక్కుల రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి సముస్టి భాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు, నాగారం పట్టణ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కీసర మండల అధ్యక్షులు కోలా కృష్ణ యాదవ్, జాతీయ మాల మహానాడు సంఘం దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు అరిగే నాగరాజు, అర్జికే కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాటా రాజు, ప్రధాన కార్యదర్శి సనాధి సాయిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాయ్ రాజు, మాల సంఘం సీనియర్ నాయకులు దిలీప్, మోతె రాజేంద్ర ప్రసాద్, యువ నాయకులు ప్రవీణ్, కేవీ అర్ తదితరులు పాల్గొన్నారు.



## అభిమానులను ఏకం చేయడమే లక్ష్యంగా...స్టార్ ఫ్యాన్డమ్ యాప్ ఆవిష్కరణ



**ఖైరతాబాద్, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** ఒకే డిజిటల్ వేదికపై దాదాపు 70 మిలియన్లకు పైగా ఎల్.ఎల్.పీ, క్రీడా సంఘాలు, సినీ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులను వారి అభిమానులతో కలిపే ఒక క్రియాశీలమైన డిజిటల్ ఎకో సిస్టమ్ ద్వారా ఏకంచేయాలనే లక్ష్యంతో స్టార్ ఫ్యాన్డమ్ ఎల్.ఎల్. పీ(స్టార్ ఫండోమ్ ఎల్.ఎల్.పీ) బృందం డా.అశ్విని పునీత్ రాజ్‌కుమార్ సహకారంతో స్టార్ ఫ్యాన్డమ్ (పి.ఆర్.కే) యాప్‌ను కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి డి.కె. శివకుమార్ చేతుల మీదుగా విడుదల చేసినట్లు స్టార్ ఫ్యాండమ్ వ్యవస్థా పకుడు, చైర్మన్ డా.సమర్ధ రాఘవ నాగభూషణం ఆదివారం నగ రంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. అయన మాట్లాడుతూ ఈ యాప్, సాంకేతికత, భావోద్వేగం, వినోదాన్ని ఒకే వేదికపై ఏకీకృతం చేస్తూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానుల హృదయాలను కలిపి, వారి ప్రియ నటుల మధ్య శాశ్వతమైన డిజిటల్ అనుబంధాన్ని నిర్మించే వేదికగా నిలుస్తోందని అన్నారు.

## బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి భారీ విజయం ఖాయం

### పసుపుల సందీప్ ముదిరాజ్



**రాజేంద్రనగర్,అక్టోబర్ 26 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్ బూత్ నంబర్ 101కి కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఇంటింటికీ వెళ్లి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ ఎస్. విఠల్, కాశీ ముదిరాజ్, శివకుమార్, నాని తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు





- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న
- ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు

**బోడుప్పల్ అక్టోబర్ 26 (జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు వివిఆర్ బ్యాంకట్ హాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ గోగుల సరిత , బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా పలు మున్సిపల్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తుంగతుర్తి రవిని ఘనంగా సన్మానించి, గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తుంగతుర్తి రవి పిలుపుమేరకు వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూల బొకేలు కాకుండా నోటు పుస్తకాలు, పెన్నులు బహుమతిగా అందించడం విశేషం. అనంతరం ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభం

- ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్ అక్టోబర్ 26 (జనంసాక్షి):** ఉప్పల్‌లోని వెంకటేశ్వర కాలనీలో ఉప్పల్ మెడికల్ ఏజెన్సీని కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభోత్సవానికి ఉప్పల్ కార్పొరేట్ మందు ముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉప్పల్లో ఎక్కడాలేని అతిపెద్ద ఏజెన్సీ నీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అలాగే కస్ట మర్లకు నాణ్యత తక్కువ ధరలకు అందించాలని యాజమాన్యానికి సూచించారు.

# నూతన వధూవరులకు ఆశీర్వదించిన అంబేద్కర్ సంఘం నాయకులు



**కొడంగల్ ,అక్టోబర్ 26 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలోని మురారి ఫంక్షన్ హాల్‌లో రేగడి మైలవరం గ్రామానికి చెందిన శిరీష–శేఖర్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘాల నాయకులు హాజరై, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని కొత్త దంపతులకు బహుకరించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షుడు శ్రీనివాస్ ,గోవర్ధన్, ఏసు ,రఘుపతి రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్రపూరితంగానే ఫార్మా రైతుల నామినేషన్లు రిజెక్ట్ చేశారు



**యాచారం, అక్టోబర్ 26 (జనంసాక్షి):** ఫార్మా రైతులు ఎలక్షన్ లో పాల్గొన కూడదని కుట్ర పూరితంగా నామినేషన్లని తిరస్కరించారని ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ నాయకులు రైతులు చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్లు వేసిన 12 మంది రైతులు ఇతర రైతులతో కలిసి ఆదివారం మేడిపల్లి లోని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవుల సరస్వతి, నాయకులు కానమోని గణేష్ ఇతర రైతులు మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఉప ఎన్నికలో నామినేషన్ వెయ్యకుండా కాంగ్రెస్ సర్కార్ అడుగడుగునా అడ్డంకులు సృష్టించిందన్నారు. ఎలక్ట్రోరల్ రోల్స్ ఇచ్చేందుకు ఆర్డిఓ మొదట నాలుగు రోజులుగా తిప్పించుకొని నిరాకరించారన్నారు. అయినా సర్టిఫికెట్ ఇచ్చేవరకు కదిలేది లేదని రైతులంతా అక్కడే కూర్చోవడంతో చేసేదేమీ లేక ఎలక్ట్రోరల్ రోల్ ఇచ్చారని చెప్పారు. ఫార్మా రైతులు ఉప ఎన్నిక బరిలో ఉంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతుందనే రైతుల నామినేషన్లు తిరస్కరించారని చెప్పారు. తిరస్కరణకు కారణాలు అడిగి తెలుసుకున్నామని నామినేషన్ పత్రాలలోని అఫిడవిట్లో సమాచారం పొందుపరచకుండా ఖాళీగా ఉంచడం వల్లే తిరస్కరించామని చెప్పారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి అఫిడవిట్లలో కూడా అలాగే ఖాళీలు ఉన్నాయని అయినా నామినేషన్లు స్వీకరించారని అన్నారు. ఈ విధంగా తిరస్కరించడం కచ్చితంగా కుట్రపూరితంగా వ్యవహరించడమే అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని చెబుతూనే ప్రభుత్వమే ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుంటే ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. నామినేషన్ల తిరస్కరణ విషయమై విషయమై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశామన్నారు.

# నేడు సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ఏఎంసీ డైరెక్టర్ అంజయ్య గుప్తా



**తలకొండపల్లి అక్టోబర్ 26(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీనివాస మురుగన్ జిన్నింగ్ మిల్లులో సోమవారం సీసీఐ నుంచి పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించనున్నట్లు ఆమన గల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్తా తెలిపారు. పత్తి రైతులకు ప్రయోజనం చేకూర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా పని చేస్తుందని ఆయన చెప్పారు. పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,తో పాటు ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ,ఏఎంసీ డైరెక్టర్లు,సింగిల్ విండో పాలక వర్గం,హాజరవుతున్నారు. కనుక కాంగ్రెస్‌పార్టీ నాయకులు,రైతులు,పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# ఏటీఆర్‌డబ్ల్యేఏ విజ్ఞప్తికి స్పందించిన ట్రాఫిక్ అధికారులు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 26 (జనంసాక్షి):** మణికొండలోని ఆలకాపూర్ టౌన్‌షిప్‌కి ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఏటీఆర్‌డబ్ల్యేఏ ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ విజ్ఞప్తికి స్పందిస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా నివాసితులు రహదారి నంబర్ 13, 4 వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు, ఆక్రమణలు, తప్పు దారుల్లో వాహనాలు నడపడం, అనధికార పార్కింగ్ వంటి సమస్యలను వివరించారు. ట్రాఫిక్ విభాగం కఠిన చర్యలు తీసుకుని రవాణా సాఫీగా జరిగేలా చూడాలని ఏటీఆర్‌డబ్ల్యేఏ కోరింది. ఎస్ఐ కృష్ణ అన్ని సమస్యలను నమోదు చేసి త్వరలో పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ బాలగోని, సభ్యులు నాగార్జున, ప్రభాకర్ రెడ్డి, పవన్ కుమార్ నాయుడు, కిషన్ మౌసురం, నివాసితులు జయప్రకాశ్ రెడ్డి, కిషన్ రావు, హైవ్ గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షుడు కిశోర్ డుంపా, ఆర్ఆర్ టవర్స్ అధ్యక్షుడు అశ్విన్ కులకర్ణి పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకే చెట్ల కొమ్మల తొలగింపు

## సీఐ నందీశ్వర్ రెడ్డి

**యాచారం, అక్టోబర్ 26 (జనంసాక్షి):** తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమా ఓదాల నివారణ కోసమే రహదారుల్లో ఏపుగా దట్టంగా పెరిగిన చెట్ల కొమ్మలను చెట్ల పొదలను తొలగిస్తున్నామని సిఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై మధు చెప్పారు. ఆదివారం సిఐ ఆధ్వర్యంలో పలువురు పోలీసులు కొత్తపల్లి, తమ్మలోనిగూడలో రోడ్డుపై ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను డోజర్లతో, జెసిబిలతో తొలగించారు. నిత్యం రహదారుల్లో వాహనాల్లో ప్రయాణికులు ఎందరో తమ రాకపోకలు కొనసాగిస్తారని వారు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వారి సురక్షిత ప్రయాణం కోసమే చెట్ల కొమ్మలను పొదలను తొలగించినట్లు చెప్పారు. ఇలాంటి ప్రజోపయోగ పనులపై పలువురు నాయకులు పోలీసుల్ని ప్రశంసించి అభినందించారు. కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**మొయినాబాద్ అక్టోబర్ 26(జనంసాక్షి):** వివాహ వేడుకల్లో పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని మధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్కాపూర్ గ్రామానికి చెందిన శివరాజ్ పాల్గొన్నారు.

